మంత్రి దృష్టికి నేతన్నల సమస్యలు

అలంపూర్ అక్టోబర్ 8 (ప్రభ న్యూస్) : ఈరోజు అలంపూర్ పర్యటనకు వచ్చిన దేవాదాయ అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ AICC కార్యదర్శి సంపత్ కుమార్ ని కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం(TRPS)అధ్యక్షుడు కోట నరసింహులు మంత్రిని కలిసి నడిగడ్డ నేతన్నల సమస్యలపై వినతి పత్రం ఇచ్చి చేనేత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సమీపంలో 2008వ సంవత్సరం లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గద్వాల నేతన్నల అభివృద్ధి కొరకు కేటాయించిన 50 ఎకరాల భూమి ని హ్యాండ్లూమ్ పార్క్ గా ప్రకటించడం జరిగింది ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ యొక్క పార్కును అభి వృద్ధి చేయకపోవడం చాలా దురదృష్టక రమని గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు చాలామంది నివసించడానికి నివాస గృహాలు లేక ఇబ్బందులకు గుర వు తున్నారని కాబట్టి ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఇందిరమ్మ ఇళ్లల్లో చేనేత కార్మికులకు ప్రత్యేక వాటా కేటాయించాలని అదేవిధంగా హ్యాండ్లూమ్ పార్క్ లో హౌస్కం వర్క్ స్కీం ఇంప్లిమెంటేషన్ చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని గతంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు మళ్లీ పునరుద్ధరించాలని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్య క్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామ కృష్ణ టిపిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్ని నాగరాజు రాజోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిపాటి దస్తగిరి పగడాకుల శంకర్ మారుతి వెంకటరమణ తదితరులు పాల్గొనడం జరిగింది.

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నేతన్నలు

విజేతలుగా గౌతమీ స్కూల్ విద్యార్థులు

అచ్చంపేట,అక్టోబర్ 8, (ప్రభ న్యూస్): 4వ జాతీయ ఫ్లయింగ్ బాల్ చాంపియన్షిప్ పురుషుల విభాగం లో తెలంగాణ రాష్ట్రం తరపున విజేతలుగా నిలిచిన క్రీడాకారులలో నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట పట్టణంలోని గౌతమి స్కూల్‌లో విద్య నభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులుండటం చాలా అరుదైన, గర్వించదగ్గ విషయమని గౌతమీ పాఠశాలల డైరెక్టర్లు రాజేష్ వారణాసి, శరత్ చంద్ర జోషిలు సోమవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. అక్టోబర్ 4న హన్మకొండ పట్టణ శివారులోని ఇండియన్ స్ప్రింగ్స్ హైస్కూల్‌లో మూడు రోజుల పాటు కొనసాగిన నాలుగవ జాతీయ ఫ్లైయింగ్ బాల్ ఛాంపియన్షిప్ పురుషుల విభాగంలో డిఫెండిరగ్ ఛాంపియన్‌గా ఉఫెనల్ మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్రం తరపు క్రీడాకారులు తలపడి విజేతగా నిలబడటం గర్వకారణము కాగా అందులో ముగ్గురు విజేతలు మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి అచ్చంపేట పట్టణంలోని గౌతమి స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు కావడం మన ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. జాతీయ స్థాయిలో మా పాఠశాల విద్యార్థులు గర్వపడే విధంగా ట్రోఫి గెలిచి జాతీయ స్థాయిలో మన ప్రాంతానికి పేరు తీసుకురావడం చాలా గర్వించదగ్గ విషయమని మరొక్క మారు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ విద్యార్థులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అభినందించినట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విజేతలైన ముగ్గురు విద్యార్థులు ట్రోఫిని అందుకోనున్నట్లు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

అచ్చంపేట అక్టోబర్ 8, (ప్రభ న్యూస్) : అచ్చంపేట పట్టణంలోని శ్రీ వాసవి క న్యకా పర మేశ్వరి దేవి దేవా ల యంలో శర న్న వ రాత్రి ఉత్సవా లలో భాగంగా మం గళ వారం నా డు శ్రీ వెంక టేశ్వర స్వామి బ్రహ్మో త్సవాలు ముగి సాయి, శ్రీ భూదేవి శ్రీదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామిని పంచ అమృతాలతో అభిషేకించి అనంతరం దేవాలయం ఉత్తరాభాగంలో గల కోనేరులో స్వామివారి శ్రీ చక్రానికి చక్రస్నానము నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి మాజీ జెడ్పి టిసి సభ్య రాలు, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కు డు అను రాధ ఈ అభిషేకం మరియు కుంకు మార్చనలో పాల్గొ న్నారు. ఈ కా ర్య క్రమంలో వాసవి మా త ఆలయ ధర్మ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ చిక్కుడు అనురాధ

బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

మల్దకల్,అక్టోబర్ 8 (ప్రభ న్యూస్): మల్దకల్ మండలం కుర్తిరావుల చెర్వు గ్రామం నందు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ అనేది గ్రామా, మండల, జిల్లాలో కొంత మంది వ్యక్తులతో ఏర్పడే బృందం. బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండ టంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత. ఈ కమిటీ లు బాలల హక్కులను కాపా డడంలో, వారికీ ఎదురయ్యే సమస్యలు పరిష్కరించడంలో పని చేస్తాయి. బాల్యం పిల్లల హక్కు అని వారందరూ కూడా స్వేచ్ఛ యుత వాతావరణంలో పెరగాలన్నారు, మరియు బాల్య వివాహాలు, బాల కార్మికులు మరియు బాలలపై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్, కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ ధనలక్ష్మి, అంగనివాడి టీచర్లు లక్ష్మి దేవి, ఎలిశమ్మ, ఆశ వర్కర్లు సరిత, శాంత కుమారి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు .

మహిళలతో మాట్లాడుతున్న సురేష్

అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందజేస్తాం

-ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ , అక్టోబర్ 8 (ప్రభన్యూస్): పార్టీల కతీతంగా 2 లక్షల రూపాయలలోపు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ మాఫీని పూర్తి చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. 9117 మంది రుణ మాఫీకి అర్హులు కాగా.. ఇప్పటికే 5832 మందికి రుణమాఫీ పూర్తి చేశా మన్నారు. మిగిలిన వారికి అతి త్వరలో రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. మక్తల్ మున్సిపాలిటీ ఆవరణలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ సందర్భంగా 2565 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ ప్రాంతంలో గతంలో ఈజీఎస్ కింద 50 లక్షల కుమించి నిధులు వచ్చేవి కాదని. ఈసారి ఏకంగా 16.5 కోట్ల నిధు లతో పనులు కేటాయించుకున్నామని తెలిపారు. రెండున్నర కోట్లతో సిసి రోడ్లు, దాదాపు మూడున్నర కోట్లతో స్కూల్ బిల్డింగులు, డ్రైనేజీల కోసం 2.7 కోట్లు, హెచ్చిఎఫ్ నిధుల కింద కోటి 28 లక్షలు, నీటి నిర్వహణ కోసం 68 లక్షలు, విపత్తుల కింద 11 లక్షలు, బిటి రోడ్ల కోసం 3.5 కోట్లతో పనులు జరుగుతున్నాయని అన్నారు. గత హయంలో ఎవరు అడగకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డును సైతం బాగు చేసుకోలేకపోయామని అన్నారు. మక్తల్ నియోజవర్గాన్ని బాగు చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ స హకరించాలని కోరారు. మక్తల్ లో అతి త్వరలో కోర్ట్ ను ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు చేపడుతున్నామని.. దీంతోపాటు కాలేజీ ముం దు పాత ప్రభుత్వ భవనంలో పల్లె దవఖాన, పాత బజార్ వద్ద సబ రిజి స్టర్ కార్యాలయం, 150 పడకల ఆసుపత్రి భవనం, సంత బజార్ కు స్థలం, ఫైర్ స్టేషన్ కు సొంత భవనాలను త్వరలోనే నిర్మించుకుందామని అన్నారు. ఈ కార్య క్రమంలో తాహశీల్దార్ ఎతీష్ కుమా ర్, మున్సి పల్ కమిషనర్ భోగేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు జో.లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, బోయ రవి కుమార్ ,కావలి రాజేందర్, నూరుద్దీన్, ఫ యాజ్, వాకిటి హనుమంతు,లాలా, కల్లూరి గోవర్ధన్ ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయడమేమనగా నా క్లయింట్లు అయినా 1) శ్రీమతి రతీలా W/o Late నానాలాల్ పబిల్ వయస్సు 64 సంలు, వృత్తి; గృహిణి 2)శ్రీమతి నీతా D/o Late నానాలాల్ పబిల్ W/o మనీజ్ బి.పబిల్, వయస్సు 42 సంలు వృత్తి; గృహిణి, 3) శ్రీమతి మనీషా D/o Late నానాలాల్ పబిల్ W/o రోహిత్ పబిల్, 34 సంలు వృత్తి; గృహిని, Allare R/o: H.No: 14-8-75/2, శాతవాహన కాలనీ, నారాయణపేట (T&M) జిల్లా: నారాయణపేట వారు తమ పూర్వీకులకు చెందిన దిగువ తెల్పబడిన షెడ్యూల్ ఆస్తులు అయిన నివాస గృహములు మరియు షాపుల గురించి పి.విజయ్‌కుమార్, పి.జితేందర్, శ్రీమతి భారతి మరియు పి.కపిల్‌కుమార్ వారిపై బాగపరిష్కారం గురించి పై తెల్పబడిన నా క్లయింట్‌లు నారాయణపేట సీనియర్ సివిల్‌జడ్జ్ గారి కోర్టులో O.S.No: 13 of 2024 దావాను వేసి IA No: 180 of 2024 ద్వారా పై తెల్పిన వారిపై, క్రింద తెల్పబడిన షెడ్యూల్ ఆస్తుల విషయమై Injection Orderను తీసుకోవడం జరిగినది. అయినప్పటికీ పై తెలిపిన విజయ్‌కుమార్ & ఇతరులు తెల్పబడిన షెడ్యూల్ ఆస్తులను ఇతరులకు అమ్మజూపుతున్నారు. కావున సమస్త ప్రజలు వాస్తవ విషయాన్ని గ్రహించి పైతెలిపిన వ్యక్తుల ద్వారా క్రింద తెల్పబడిన షెడ్యూల్ ఆస్తులను కొనుగోలు చేయడంగాని ఇతర ఎలాంటి లావాదేవీలు చేయకూడదని తెలియజేయుచున్నాము. ఒక వేళ క్రింద తెలిపిన షెడ్యూల్ స్థిర ఆస్తులపై ఎలాంటి లావాదేవీలు జరిపినా అట్టి లావాదేవీలు చెల్లనేరవని మరియు కోర్టు ఆర్డర్ దిక్కరణ క్రింద పరిగణించబడుతుతాయని సమస్త ప్రజానీకానికి తెలియజేస్తున్నాము.

1) ఓపెన్ ప్లాట్ Sy No:112/1 విస్తీర్ణం: 1088.88 చ.గజములు, పళ్లబుజుర్గు, నారాయణపేట, జిల్లా: నారాయణపేట.
2) ఓపెన్ ప్లాట్ Sy No:112/1, విస్తీర్ణం: 657.35 చ.గజములు, పళ్లబుజుర్గు, నారాయణపేట, జిల్లా: నారాయణపేట.
3) ఓపెన్ ప్లాట్ Sy No:112/1, విస్తీర్ణం: 127.77 చ.గజములు, పళ్లబుజుర్గు, నారాయణపేట, జిల్లా: నారాయణపేట.
4) నివాస గృహము H.No: 4-8-75/2, విస్తీర్ణం: 182.50 చ.గజములు, శాతవాహన కాలనీ, నారాయణపేట పట్టణము, జిల్లా నారాయణపేట.

తేది: 4-10-2024 ఇట్లు

Sd/- C.VIJAYA BHASKER REDDY
KRANTHI KUMAR, Advocates
H.No: 1-5-31/75, RTC Colony 'X' Road, Narayanpet-509210, Cell: 9440873252.

జోగులాంబను దర్శించుకున్న మహిళా అఘోరి

అలంపూర్ రూరల్, అక్టోబర్ 8(ప్రభ న్యూస్): జోగులాంబ దేవి శరన్న వరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగ ళవారం శక్తిపీఠమైన అలంపురం పుణ్యక్షేత్రాన్ని దిగంబర మహిళా నాగసాధు అఘోరి దర్శించుకున్నారు. దీంతో భక్తులు నాగ సాధువులు దర్శించుకుని వారి ఆశీర్వాదం పొందారు. అనం తరం ఆలయంలో ఆలయ పాలక మండలి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న చండీ హో మాల్లో అఘోరి సైతం పాల్గొనడంతో ధర్మకర్తలు మరింత ఆధ్యాత్మిక సంబురానికి లోనయ్యారు. అనంతరం పలువురిని ఆశీర్వదించారు.

ఉచిత వైద్య శిబిరం

చారకొండ అక్టోబర్ 8(ప్రభ న్యూస్): చార కొండ మండల కేంద్రా నికి చెందిన చిలివేరు శ్రీనివాసులు తల్లి దం డ్రులు చిలువేరు మల్లప్ప మల్లమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీశైలం దేవ స్థానం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా మంగళవారం పుణ్యక్షేత్రానికి వచ్చి పోయే భక్తులకు శ్రీనివాసులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. అదేవిధంగా సత్రం సిబ్బందికి ఉచితంగా బట్టలు పంపిణీ చేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సత్రం సిబ్బంది ఏల్పుల కృష్ణ జి. గోవిందరాజు, పి. గిరిధర్, భూత్పూర్ శంకరయ్య, పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారిచే సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23.10.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942511905	రామాపురం వెంకటేశ్వర్లు	తండ్రి రామాపురం	1-6, బస్వాపూర్, బస్వాపూర్, ఉండవెల్లి మండలం, జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ తెలంగాణ -509152	07/06/2024	596487.56
జూబ్లీహిల్స్	103942511906	రామాపురం వెంకటేశ్వర్లు	తండ్రి రామాపురం	1-6, బస్వాపూర్, బస్వాపూర్, ఉండవెల్లి మండలం, జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ తెలంగాణ -509152	07/06/2024	1557555.21

వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్